


శనివారం 19 జూలై 2025

పేజీలు : 10

# పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి



ప్లాస్టిక్ కు బదులుగా స్టీల్ సామాగ్రి వినియోగించాలి

ఆరేపల్లి చౌరస్తా వద్ద త్రిశూలం వాటర్ ఫౌంటెన్ ప్రారంభం

ప్రజాపాలనలో పలు సంక్షేమ పథకాలు అమలు

హుస్నాబాద్ మార్నింగ్ వాక్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

## మతి భ్రమించి మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతుండు

కేవలం వార్తల్లో ఉండేందుకే మహేష్ గౌడ్ అబద్దాలు

చెప్పడాన్నే పనిగా పెట్టుకున్నారు

మైనంపల్లి ఉడత ఊపులకు భయపడే వారే లేరు

ఇంచార్జీ మంత్రి వివేక్ జిల్లా కు ఏం చేస్తారో

చెప్పకుండా చవకబారు మాటలు మాట్లాడారు

మాజీ ఎమ్మెల్యే యం.పద్మాదేవేందర్ రెడ్డి



# నేనుంటా.. మీవేంటా



స్థానిక సంస్థలలో కాషాయ జండా ఎగరాలి

డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి

భాజాపా రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

పంచాయతీ నుండి పార్లమెంట్ దాకా గెలవాలి

పేరుకే సన్నాలు..... పెట్టేది సున్నాలు

ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

లోకల్ బాడీని అధ్యక్షునికి గిఫ్ట్ గా ఇద్దాం...

ఎమ్మెల్సీ అంజిరెడ్డి

*బీజేపీ కి బలం బలగం కార్యకర్తలే అని రాష్ట్ర దేశ అభివృద్ధి డబల్ ఇంజన్ సర్కార్ తోనే సాధ్యమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావ్ స్పష్టం చేశారు. శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడుగా నియమితులైన రామచంద్రరావు తొలిసారి మెదక్ జిల్లాకు రాగా బిజెపి శ్రేణులు బైకు ర్యాలీతో డిజె సౌండ్లతో టపాసులు కాల్చి గజమాలతో ఘన స్వాగతం పలికారు. జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అధ్యక్షతనదభారతీయ జనతా పార్టీ జిల్లా కార్యకర్తల సమ్మేళనం నిర్వహించగా ముఖ్య అతిథిగా నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు హాజరైయ్యారు.*

# పట్టణ ప్రజలకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై అవగాహన

హెలికాప్టర్ ఆకారంలో ఉండి పొడి చెత్తను సేకరించే డ్రై హెలి వాహనం

మున్సిపల్ అధికారులను అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, జూలై 18 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణ ప్రజలకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై అవగాహన కోసం డ్రై హెలి అనే వాహనాన్ని తయారు చేయడం జరిగింది. హెలికాప్టర్ ఆకారంలో ఉండి పొడి చెత్తను సేకరించే వాహనం. ఈ డ్రై హెలి అనే కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి శుక్రవారం ప్రారంభించారు. రోడ్డు పైన ఉన్న అవసరం లేని తోపుడు బండిని తీసుకొచ్చి దానికి మన డిఆర్ సిసి నుండి గ్రీన్ కలర్ ప్లాస్టిక్ బాటిల్స్ 732 ను సేకరించి హెలికాప్టర్ ఆకారంలో తయారు చేయడం జరిగింది. ఇంట్లో వాడకం లేని సీలింగ్ ఫ్యాన్, పనికి రాని కూలర్ ఫ్యాన్ ను అమర్చడం జరిగింది. దీనిని ప్రతి వార్డ్ లో ఇంటింటికి తిరిగి వారి ఇంట్లో ఉన్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను తీసుకొని జ్యూట్ బ్యాగు లు ఇస్తూ ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలపై అవగాహన చేయడం జరిగింది. మంత్రి పొన్నం ప్రభాకర్ పలు వార్డ్ లలో ప్రజల



సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆరేపల్లి లో మొక్కలు నాటారు. పారిశుద్ధ్య కార్మికులకు పిపిఈ కిట్, రెయిన్ కోట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, ఎసిపి సదానందం, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

ప్లాస్టిక్ కు బదులుగా స్టీల్ సామాగ్రి వినియోగించాలి

ఆరేపల్లి చౌరస్తా వద్ద త్రిశూలం వాటర్ ఫౌంటెన్ ప్రారంభం

ప్రజాపాలనలో పలు సంక్షేమ పథకాలు అమలు

హుస్నాబాద్ మార్నింగ్ వాక్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

**హుస్నాబాద్, జూలై 18 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణ ప్రజలతో కలిసి మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యల పై వెంటనే అధికారులతో చర్చించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల ఎదురయ్యే సమస్యలపై మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2024–25 సర్వేలో జాతీయ స్థాయిలో హుస్నాబాద్ మున్సిపాలిటీకి 139 వ ర్యాంక్, రాష్ట్ర స్థాయిలో మొత్తం 150 మున్సిపాలిటీతో పోటీపడి 9వ ర్యాంక్, జిల్లా స్థాయిలో 1 వ ర్యాంక్ సాధించి ఓడిఎఫ్ ప్లస్ ప్లస్ సర్టిఫికేట్ పొందడంతో మున్సిపల్ అధికారులను, సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామగ్రామ స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నామని పెళ్ళిళ్ళు శుభకార్యాలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడవద్దని స్టీల్ సామాగ్రి వాడాలని సూచించారు. హుస్నాబాద్ సుందరీకరణలో భాగంగా పొట్లపల్లి వెళ్ళే దారిలో ఆరేపల్లి చౌరస్తా వద్ద త్రిశూలం వాటర్ ఫౌంటెన్ ను ప్రారంభించామన్నారు. ఇప్పటికే పట్టణంలో పెద్ద ఎత్తున సీసీ రోడ్లు, నాళాల నిర్మాణాలు పూర్తి అవుతున్నాయన్నారు. జాతీయ రహదారి పెండింగ్ పనులు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం



పంపిణీ, మహిళా సాధికారత దిశగా తమ ప్రభుత్వం ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్, మహిళలకు వడ్డీలేని రుణాలు, 60 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ, రైతులకు రైతు భరోసా, 2 లక్షల వరకు రైతు రుణమాఫీ, మహిళల సంఘాలకు ఆర్టీసీ బస్సులు తదితర పథకాలు అమలు చేస్తున్నామని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ మార్నింగ్ వాపులో సిద్దిపేట జిల్లా గ్రంథాలయం చైర్మన్ లింగమూర్తి , సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య , మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మా రవీందర్, వల్లపు రాజు, శ్రీనివాస్, సరోజన, కాంగ్రెస్ నాయకులు బూరుగు కృష్ణస్వామి , పున్న సది , మాజీ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ అక్కు శ్రీనివాస్, వివి రమణ, రమేష్, గడిపే రమ, పచ్చిమట్ల రాధ, నాయిని రజిత, సాగర్, శ్రీకాంత్, నగేష్, రాకేష్, కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మార్కుక్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పర్యటన

**సిద్దిపేట :** మండల కేంద్రం లో ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 67 శాంక్షన్ 33 గ్రౌండింగ్ అయ్యాయని అధికారులు కలెక్టర్ కి తెలిపారు. ఇల్లు మొదలు పెట్టని వారితో సమావేశం ఏర్పాటు చేసి కట్టుకొని ఎడల నోటీస్ ఇవ్వాలని వేరొక లబ్ధిదారునికి ఇవ్వాలని ఎంపీడీవో కి తెలిపారు. మోడుసు రాజిరెడ్డి, లక్కరాజు బాలమనీ, ములుగు లత లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించి వేగంగా నిర్మాణం పూర్తి చేస్తే అంతే త్వరగా ప్రభుత్వం మీ అకౌంట్ లో నిధులు విడుదల చేస్తుందని తెలిపారు.గ్రామంలో ఓపెన్ డ్రైనేజ్ అక్కడక్కడ మురికి కాలువల తియ్యకుండా అపరిశుభ్రంగా ఉన్నందున 2 రోజుల్లో పూర్తి పరిశుభ్రంగా చేసి అంటువ్యాధులు రాకుండా స్ప్రే చెయ్యాలని పంచాయతీ కార్యదర్శి నీ ఆదేశించారు. మండల తహసిల్దార్ కార్యాలయం లో భూ భారతి అప్లికేషన్ ప్రక్రియ గూర్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భూ భారతి అప్లికేషన్ లలో డైలీ ప్రోగ్రెస్ కనిపించాలి. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అప్లికేషన్స్ పరిష్కరించాలని ఆదేశించారు. కొత్త రేషన్ కార్డ్ ఎన్ని సభ్యుల చేర్పినవి ఎన్ని రేషన్ కార్డ్స్ ఉన్నాయో వివరాలను అడిగి తెలుసుకున్నారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలిం చారు. కూరను మెనూ ప్రకారం నాణ్యమైన ఆహార పదార్థాలు వాడుతూ రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశిం చారు. పాఠశాల ప్రాంగణం మొత్తం తిరిగారు. వాలీబాల్ ఆడుతున్న విద్యార్థుల వద్దకు వెళ్ళి మాట్లాడారు.ఇష్టమైన ఆట పూర్తిగా నేర్చుకోవాలని, ఆట ఒక స్ఫూర్తి మరియు లీడర్ షిప్ క్వాలిటీ నేర్పిస్తుంది బాగా ఆడాలనీ విద్యార్థులకు సూచించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. ఉపాధ్యాయుల లీవ్ లెటర్ లు చూశారు.

## పట్టణ క్యాంప్ కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**హుస్నాబాద్, జూలై 18 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో శుక్రవారం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, చిత్తారి రవీందర్, చిత్తారి పద్మ, కోమటి సత్యనారాయణ, వల్లపు రాజు, పున్న సది, భూక్య సరోజన, బూరుగు కృష్ణస్వామి, సావుల రాజయ్య, గడిపే బాలు, కొండపర్తి నగేష్, బత్తుల రవీందర్, అనగోని రమేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇనగండ్లలో క్షయ వ్యాధి క్యాంప్ నిర్వహణ

**సి.బెళగల్ :** క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సి.బెళగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మిథున్ న్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం సి.బెళగల్ మండలంలోని ఇనగండ్ల గ్రామంలో టీబి ముక్త అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి నిర్మూలన క్యాంపు నిర్వహించారు. గ్రామంలో 104 వాహనంతో వద్ద 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు బిపి, షుగర్, ఆయాసం దగ్గు లక్షణాలున్న వారికి గల్ల పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో టీబీ లక్షణాలు ఉన్న వ్యక్తులకు ఉచితంగా ఆరు నెలల పాటు ఉచితంగా మందులు పంపిణీ చేసి, పోషకాహారం కోసం ప్రతినెల 1000 రూపాయల ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. క్షయ అంటువ్యాధి కనుక తగు జాగ్రత్తలు తీసుకుంటే ఆరు నెలల్లోపు టీబి వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ నాగమహేంద్ర, చిన్నయ్య, ఏఎన్ఎం జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ సీఎం గా ఉన్నప్పుడు కేటీఆర్.. వేరు వేరుగా లోకేష్.. జగన్‌తో రహస్య భేటీ

బీజేపీ డైరెక్షన్ లో ఓ ఫామ్ హౌజ్ లో భేటీ జరిగింది

కేటీఆర్ సమాధానం చెప్పాలని జగ్గారెడ్డి డిమాండ్

**హైదరాబాద్ :** కేసీఆర్ సీఎం గా ఉన్నప్పుడు కేటీఆర్..వేరు వేరుగా లోకేష్..జగన్ తో రహస్య భేటీ బీజేపీ డైరెక్షన్ లో ఓ ఫామ్ హౌజ్ లో భేటీ జరిగిందని దీనిపై కేటీఆర్ సమాధానం చెప్పాలని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి డిమాండ్ చేసారు.ఎం రేవంత్ మీలాగా సాటు మాటు మీటింగులు పెట్టడు సాటు కి సంసారం చేసిది మీరు..బురద జల్లేది మా పైనా..?అని ఆగ్రహం వ్యక్తం చేసారు. శుక్రవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ పదేళ్లలో కెసిఆర్ సీఎం గా ఉన్నప్పుడు ఏం జరిగింది అనేది ప్రజలకు తెలుసు . అందుకే రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ కి పట్టం గట్టారు. . పదేళ్లలో కేసీఆర్ సచివాలయం రాలేదు .. ప్రజల మధ్య తిరగలేదు ఢిల్లీకి వెళ్ళి కేంద్రాన్ని కలిసింది లేదు కేసీఆర్ . అధికారం పోయే సరికి.. షాక్ లో ఉన్నారు. పదేళు రాజభోగాలు అనుభవించి... ఇప్పుడు లేకపోయేసరికి షాక్ లో ఉన్నారు . సీఎం రేవంత్..కేంద్రం తో నిధులు సమకూర్చుకోవాలి.సీఎం గా వాళ్ళ బాధ్యత వాళ్ళు నెరవేర్చడం తప్పా..? . సీఎం తో పాటు ఉత్తం..శ్రీధర్ బాబు కూడా ఉన్నారు బిఆర్ఎస్ వాళ్లకు కళ్ళు దొబ్బినయా..? అని ప్రశ్నించారు. కండ్లు కనపడటం లేదనిపిస్తుందిమీకు బాధ్యత లేదు...

# నేనుంటా.. మీవేంటా

స్థానిక సంస్థలలో కాషాయ జండా ఎగరాలి

డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి

భాజాపా రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

పంచాయతీ నుండి పార్లమెంట్ దాకా గెలవాలి

పేరుకే సన్నాలు..... పెట్టేది సున్నాలు

ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

లోకల్ బాడీని అధ్యక్షునికి గిఫ్ట్ గా ఇద్దాం... ఎమ్మెల్సీ అంజిరెడ్డి



మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి )బీజేపీ కి బలం బలగం కార్యకర్తలే అని రాష్ట్ర దేశ అభివృద్ధి డబల్ ఇంజన్ సర్కార్ తోనే సాధ్యమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావ్ స్పష్టం చేశారు. శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడుగా నియమితులైన రామచంద్రరావు తొలిసారి మెదక్ జిల్లాకు రాగా బిజెపి శ్రేణులు బైకు ర్యాలీతో డిజె సౌండ్లతో టపాసులు కాల్చి గజమాలతో ఘన స్వాగతం పలికారు. జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అధ్యక్షతనదభారతీయ జనతా పార్టీ జిల్లా కార్యకర్తల సమ్మేళనం నిర్వహించగా ముఖ్య అతిథిగా నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడుతూ మోస పూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన చేతకాక ఢిల్లీలో చెక్కర్లు కొడుతుందని విమర్శించారు. రైతులకు రైతుబంధు రుణమాఫీ చెయ్యకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ను ప్రజలు తరిమికొట్టే సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లోనే గాక బీజేపీ గ్రామీణ ప్రాంతంలోనూ పెరుగుతోందన్నారు.తెలంగాణలో బీజేపీకి 40లక్షల పార్టీ సభ్యత్వంఉందన్నారు.తెలంగాణలో బీజేపీ పార్టీ అంచలం చలుగా పెరుగుతోంద న్నారు.తెలంగాణకు 12 లక్షల కోట్ల నిధులు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వమేనని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు 420 హామీలు అమలు చేయకుం డా మోసం చేసిందన్నారు.సింగూర్ కింద పంటలు పండించే రైతులకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతులను మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆర్ఎస్ హయాంలోనూ మెదక్ జిల్లాలో అభివృద్ధి జరగలేదని అందుకే బీజేపీ వస్తే డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందన్నారు. పివి నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు అయన హయాంలో ఇవ్వని ఖాజీపేట లో కోచ్ ఫ్యాక్టరీని మోడీ సర్కార్ ఇచ్చిందన్నారు. ఖాజీపేట రైల్వే ఫ్యాక్టరీ కి త్వరలో నే కేంద్ర రైల్వే మంత్రి ప్రారంభించబోతున్నారని తెలిపారు.బీజేపీ అన్ని వర్గాల పక్షాన పనిచేస్తుందన్నారు. బీజేపీ బిసిల పార్టీ ప్రధానిగా మోడీ కేంద్ర మంత్రి వర్గంలో 20మంది మంత్రులున్నారు. బిసి ల పట్ల చిత్త శుద్ధి ఉంటే సీఎం రేవంత్ ను రిజైన్ చేయించి బిసిని సీఎం చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పాలన లో దేశాన్ని దోచుకున్నారు.మోడీ సారథ్యంలో అవినీతి రహిత పాలన సాగుతోందన్నారు.బిసి లకు 42శాతం రిజర్వేషన్స్ కు బీజేపీ కట్టుబడి ఉంది కానీ మైనార్టీల రిజర్వేషన్స్ తో హైదరాబాద్ లో పదవులు కోల్పోయింది బిసి లే అని స్పష్టం చేశారు.కాంగ్రెస్, బిఆర్ఎస్ లు ఓటు బ్యాంక్ పాలిటిక్స్ చేయిస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులను గెలుపించేది నేనే అని రాష్ట్ర అధ్యక్షుడు మద్దతు ప్రకటించారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలిచి తీరుతుంది.2028లో బీజేపీ తెలంగాణ లో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మోడీ పథకాలు ప్రజలకు వివరించాలని కాంగ్రెస్, బీజేపీ పార్టీల మోసాలు ప్రజలకు చెప్పాలని సూచించారు. బీజేపీ అధికారంలోకి రావాలనే సంకల్పం తో క్యాడర్ ముందుకు సాగాలి కాంగ్రెస్ తప్పిదాలపై బీజేపీ పోరాటాలు చేస్తుందన్నారు. పేరుకే సన్నాలు.... పెట్టేది సున్నాలు పంచాయతీ నుండి పార్లమెంటు దాకా గెలవాలి ఎంపీ రఘునందన్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి పథకాలు అమలు చేయడంలో ప్రజలకు సున్నం పెడుతున్నారని ఎంపీ రఘు నందన్ రావు వ్యంగ్యస్త్రాలు విసిరారు. జిల్లాతో అనుబంధం ఉన్నటువంటి అధ్యక్షుడు రామచందర్రావు సారథ్యంలో జిల్లాలోని సర్పంచ్, ఎంపీటీసీ,జెడ్పిటిసి, మున్సిపల్ ,జెడ్పి చైర్మన్ తో పాటు అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మోడీ మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించిన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రాహుల్ గాంధీ చెప్పిన మాట నిజమైతే కుల గణనపై మీకు దమ్ముంటే క్యాబినెట్లో 15 మందిలో బీసీలకు 8 మంత్రి పదవులు ఉండాలని కానీ మీరిచ్చింది ముగ్గురికి పదవులు ఇచ్చి మోసం చేసింది మీరు కాదా అని మహేష్ కుమార్ గౌడ్ ను ప్రశ్నించారు.సమ్మేళనం లో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్,సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు శంకర్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి నాయకులు నందా రెడ్డి,పర్ణిత సుభాష్ గౌడ్,రమేష్ గౌడ్, రాజేందర్, ఎం ఎల్ ఎన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, గడ్డం కాశినాథ్, సంగప్ప, సత్యనారాయణ, సుభాష్ గౌడ్, రాగి రాములు, రమేష్ గౌడ్, మండలాల అధ్యక్షులు సతీష్, హరీష్ ,రంజిత్ రెడ్డి ,సంతోష్, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు సతీష్ పటేల్,తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో బాలుడు మృతి



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 18:** వీధి కుక్కల దాడిలో బాలుడు మృతి చెందిన ఘటన రూప్ల తాండ గ్రామపంచాయతీలో చోటుచేసుకుంది,శివ్వంపేట మండలం రూప్ల తండాకు చెందిన లావణ్య,ఓబ్యా దంపతుల కుమారుడు నితిన్ (3) శుక్రవారం ఇంటి బయట ఆడుకుంటుండగా వీధి కుక్కలు దాడి చేశాయి,దాడిలో తీవ్రంగా గాయపడిన నితిన్ ను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు,తీవ్రంగా రక్త గాయాలైన నితిన్ చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు,

## అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలాంటివి

విద్య, వైద్యానికి ప్రాధాన్యమిస్తున్న తెలంగాణ ప్రభుత్వం

**260 మందికి కోటి 50 లక్షల చెక్కులు పంపిణి**

ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్



**మెదక్ (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ అన్నారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు కళ్ళలాంటివని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మెదక్ నియోజకవర్గం లోని 260మంది లబ్ధిదారులకు రూ 1.50కోట్ల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన విదంగా ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. అన్నదాతలకు రైతు భరోసా, రుణమాఫీ అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గం లో మౌళిక వసతుల కల్పన కోసం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు తెచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.మెదక్ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి కష్ట సుఖాలను కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుప్రభాతరావ్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొజ్జ పవన్, శ్రీనివాస్ చౌదరి, ముత్యం గౌడ్, దేమే యాదగిరి, బాబర్, యూత్ కాంగ్రెస్ మెదక్ నియోజకవర్గ అధ్యక్షులు భరత్ గౌడ్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గమ్మ ను దర్శించుకొన్న అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ (ప్రజాజ్యోతి )మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ మెంచ్ నగేష్ ఆషాడ మాసం పురస్కరించుకొని శుక్రవారం సతి సమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి ఏడుపాయల వన దుర్గ భవాని మాతను దర్శించుకున్నారు. అమ్మవారికి బోనాలు,వొడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అదనపు కలెక్టర్ ను ఆలయ అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు, వీరికి ఆలయ కార్యనిర్వహణ అధికారి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, రవి, నరేష్ గౌడ్, మరియు రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మతి భ్రమించి మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతుండు

**కేవలం వార్తల్లో ఉండేందుకే మహేష్ గౌడ్ అబద్దాలు**
**చెప్పడాన్నే పనిగా పెట్టుకున్నారు**
**మైనంపల్లి ఉడత ఊపులకు భయపడే వారే లేరు**
**ఇంచార్జీ మంత్రి వివేక్ జిల్లా కు ఏం చేస్తారో చెప్పకుండా చవకబారు మాటలు మాట్లాడారు**
**మాజీ ఎమ్మెల్యే యం.పద్మాదేవేందర్ రెడ్డి**



మెదక్ (ప్రజాజ్యోతి )టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు... కేసీఆర్ ,హరీష్ రావు లపై టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యల్లో ఆవగింజతైనా నిజాలు లేవు, కేసీఆర్ తెలంగాణ తేకపోతే నీకు పీసీసీ అధ్యక్షుడు పదవి ఎక్కడిది అని ప్రశ్నిచారు. ఉమ్మడి రాష్ట్రం ఉంటె మీరు జన్మలో పీసీసీ అధ్యక్షుడువి అయ్యేవాడివా .రేవంత్ మెప్పు కోసం నీ స్థాయిని దిగజార్చుకుని బజారు భాష మాట్లాడుతున్నారని అన్నారు. ప్రత్యక్ష ఎన్నికల్లో ఎన్నడూ గెలవని మీరు ప్రజలకు సంబంధం లేని విషయాలు మాట్లాడుతున్నారు. కేసీఆర్ హరీష్ రావులను తిట్టడంలో ఉన్న శ్రద్ధ, రైతులకు యూరియా అందించడం లో చూపించండి. సింగూర్ నుండి సాగు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోండని హితవు పలికారు. కేసీఆర్ ,హరీష్ రావుల రాజకీయ అనుభవం ముందు మీరు ఎంత. 19 నెలల్లోనే 2 లక్షల కోట్ల అప్పు తెచ్చి పదేళ్లలో పరిమితికి లోబడి నాలుగు లక్షల 20 వేల కోట్ల అప్పు తెచ్చిన కేసీఆర్ ని తప్పుబట్టడానికి సిగ్గు ఉండాలని దుయ్యబట్టారు. ఏడాది లో 2 లక్షల ఉద్యోగాల ఉద్యోగాలు ఇస్తామని ప్రియాంక తో యూత్ డిక్లరేషన్ విడుదల చేయించి మరీ 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు.ఆరవై వేల ఉద్యోగాలు ఇచ్చామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. వాటిలో 50 వేలు కేసీఆర్ హయంలో ఇచ్చిన ఆ డబ్బులను ఎక్కడకు మళ్లిస్తుందో మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలని డిమాండ్ చేశారు .కేసీఆర్ అప్పు తెచ్చి అభివృద్ధి ,సంక్షేమాల్లో తెలంగాణ ను దేశంలో అగ్రగామిగా తెలంగాణ రాష్ట్రంగా మార్చారు. తెలంగాణ లో అనేక శాశ్వత ఆస్తులు సృష్టించిన ఘనత కేసీఆర్ ది. కేసీఆర్ వచ్చాకే కరెంటుకు సాగు తాగు నీళ్లకు నోచుకోని తెలంగాణ అన్నింటా సర్ఫస్ అయ్యింది. ప్రజాదర్బార్ పెట్టి రోజూ ప్రజలను కలుస్తానన్న రేవంత్ కోతలపై మహేష్ మాట్లాడాలి. అప్పుల కోసం అడ్డదారులు తొక్కుతూ ప్రజలకు మీరే భారంగా మారారు. స్థానిక ఎన్నికల్లో మీరు ఎన్ని ప్రలోభాలు పెట్టినా హస్తం గుర్తుకు ఓటేసేందుకు ప్రజలు సిద్ధంగా లేరు .నదీజలాల్లో రేవంత్ రాష్ట్రానికి చేస్తున్న ద్రోహాన్ని అంకెలతో సహా బయటపెట్టినందుకే మా హరీష్ రావు పై మహేష్ గౌడ్ రంకెలు వేస్తున్నారని మండి పడ్డారు.రాహుల్ గాంధేమో రాజ్యాంగం పట్టుకుని దేశం తిరుగుతుంటే రేవంత్ ,మహేష్ కుమార్ గౌడ్ ల నుంచి కింది స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల దాకా రాజకీయ కట్టుబాట్లు దాటి ప్రవర్తిస్తున్నారు. సాగునీటి రంగం మీ కాంగ్రెస్ నేతల ఎత్తులు హరీష్ రావు అనుభవం ,పరిజ్ఞానం ముందు నిలబడేవి కావు .హరీష్ రావు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ను టైం ఉన్నపుడు చూడండి. ఇందిరా గాంధీ 1984 లో మరణించారు, 40 యేండ్లు దాటింది అయినా చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్న కాంగ్రెస్ నేతల తీరును చూసి జాలేస్తుంది. కేసీఆర్ మెదక్ బిడ్డ ..మెదక్ ప్రజలకు ఎవరేమిటో అంతా తెలుసు. నిజామాబాద్ నుంచి వచ్చిన మహేష్ కుమార్ గౌడ్ చెప్పాల్సిన అవసరం లేదు .మెదక్ జిల్లా కేంద్రంగా మారినా ,మెడికల్ కాలేజీ వచ్చినా ,ఘనపురం ఆయకట్ట సమర్థం పెంచడం, చెక్ డ్యామ్ ల నిర్మాణం కేసీఆర్ ఘనతే. అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ నేతలకు లేదు.బనకచర్ల పై తప్పు చేసి ఇంకా బొంకితే నమ్మడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరని అన్నారు .ఆరవై వేల ఉద్యోగాలు ఇచ్చామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు ..వాటిలో 50 వేలు కేసీఆర్ హయం లో ఇచ్చిన నోటిఫికెషన్లే .అసెంబ్లీ ని ప్రభుత్వం లో ఉన్నవాళ్లు పెడతారు. ప్రతిపక్షం కాదు అనే సోయి కూడా లేదు. అసెంబ్లీ పెట్టండి చర్చకు సిద్ధం అని హరీష్ రావు రోజూ చెబుతున్నారు, అసెంబ్లీ గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగూర్ నుండి సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# ఉద్యమకారుల హామీలను అమలు చేయాలి

**-టియు జెఎసి చైర్మన్ సుల్తాన్ యాదగిరి.**

**రాయపోల్ జులై 18 ప్రజాజ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు. శుక్రవారం గజ్వేల్ లో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల హామీలు అమలు చేయాలని అంబేద్కర్ విగ్రహనికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలిదశ ఉద్యమంలో 369 మంది తుపాకి తూటాలకు బలైపోయారు అని,మలి దశ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానాలు చేసుకున్నారు. మిగిలిన ఉద్యమకారులు, శారీరకంగా, వృత్తి రిత్యా ఆర్థికంగా ఎంతో విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలోనే ఉద్యమకారులను ఆదుకుంటామని ప్రకటించిందన్నారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఉద్యమకారులకు అన్ని రకాలుగా ఆదుకుంటుందని ఆశిస్తున్నామని తెలిపారు. అలాగే ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 250 గజాల స్థలంలో నాలుగు



గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలి, ప్రతి నెల 30 వేల ఇవ్వాలని అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్, కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, రాష్ట్ర జర్నలిస్టుల విభాగం నాయకులు పుట్ట రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్లమల్ల శ్రీనివాస్, ఏలూరు బాబు, విద్యార్థి రాష్ట్ర నాయకులు రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి మోత్కూరు మల్లేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంధమల్ల యాదగిరి, గిరిపల్లె మల్లేశం, చంద్రకళ, అక్కారం నర్సింలు, తెగులు కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ దయతో రాష్టం సుభిక్షంగా ఉండాలి

**దుర్గమ్మ ను దర్శించుకున్న కమలం దళపతి రాంచందర్ రావు**



**మెదక్ (ప్రజాజ్యోతి ) తెలంగాణ లోనే ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన** ఏడుపాయల వన దుర్గ మాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. నూతన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు , ఎంపీ రఘునందన్ రావు , ఏమ్మెల్సీ అంజిరెడ్డి, ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారిని దర్శనానికి రాగ. వీరిని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు, వీరిని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఘనంగా సత్కరించారు, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మ వారిని కోరుకుంటున్నట్టు తెలిపారు. వీరి వెంట బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్,, మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,దేవస్థానం సిబ్బంది సూర్య శ్రీనివాస్ , ప్రతాప్ రెడ్డి, నరేష్ గౌడ్, రవి,మరియు పాపన్నపేట్ ఎస్సై శ్రీనివాస్ గౌడ్, పోలీస్ సిబ్బంది, కొల్చారం, పాపన్న పేట్ మండల అధ్యక్షులు హరీష్, సంతోష్,బిజెపి రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

**జగదేవపూర్ మండలంలో విషాదం**
**సంతాపం వ్యక్తం తెలిపిన ఉపాధ్యాయ సంఘాలు**



**జగదేవపూర్: జూలై 18( ప్రజాజ్యోతి)** గుండెపోటుతో ఓ ఉపాధ్యాయుడు మృతి చెందిన ఘటన సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలో చోటు చేసుకుంది. దీంతో పీర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో తీవ్ర విషాదానికి దారి తీసింది. ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. జగదేవపూర్ మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన కేతోజ్ సోమాచారి(55) పీర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా రోజు మాదిరిగానే ఉదయం పాఠశాలకు వచ్చిన కొద్ది గంటల్లోనే చాతిలో నొప్పి వస్తుందని సహచర ఉపాధ్యాయులకు చెప్పాడు. వెంటనే టీచర్లు సోమాచారిని జగదేవపూర్ లోని ఓ ప్రైవేట్ క్లినిక్ కు తీసుకువచ్చారు. గమనించిన వైద్యుడు పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో కారులో హైదరాబాద్ తీసుకు వెళ్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సంతాపం వ్యక్తం చేసిన ఎంఈఓ, ఉపాధ్యాయులు ఆకాల మరణం చెందిన ఉపాధ్యాయుడు సోమచారి మృతి పట్ల ఎంఈఓ మాధవరెడ్డి, టిపిటిఎఫ్ జిల్లా నేత శంకర్, మండల అధ్యక్షుడు సత్తయ్య, పిఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శశిధర్ శర్మ, మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాయక్, యూటిఎఫ్ రాష్ట్ర నేత వెంకట్ కిరణ్, మండల శాఖ నేతలు రాంచంద్రం, ప్రవీణ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సైదులు, కనకయ్య, ఉపాధ్యాయులు చంద్రకళ, సరోజ, జలేందర్ రెడ్డి, పరశురాములు, ఎంఆర్ సి సిబ్బంది బాలు, కరుణాకర్, గోవర్ధన్, రమణ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

**భోజనంలో నాణ్యత పాటించాలి**
**ఇందిరమ్మ ఇళ్లను వేగవంతం చేయాలి**
**రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**
**జిల్లా కలెక్టర్ హైమావతి**
**మర్కూక్ మండలంలో పర్యటన**



**మర్కూక్ జూలై 18(ప్రజాజ్యోతి )** విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. జిల్లా కలెక్టర్ హైమావతి మర్కుక్ మండల కేంద్రంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలుపై ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు, తహసిల్దార్ కార్యాలయం, జెడ్పీ హైస్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ గృహాల నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. "600 చదరపు అడుగుల కింద నిర్మాణం పూర్తిచేసిన లబ్ధిదారులకు వెంటనే వారి ఖాతాల్లో నిధులు జమ అవుతాయి," అని ఆమె తెలిపారు. జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, పరీక్షల కోసం ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదువులు చదవాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించిన ఆమె, మెనూ ప్రకారమే భోజనం అందించాలనీ, నాణ్యతపై రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్, రోగుల నుండి అభిప్రాయాలను తెలుసుకున్నారు. సమీకృత ప్రభుత్వ భవనంలో తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల మార్పు అంశంపై ఆమె పైస్థాయి అధికారులతో చర్చించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో అశోక్ కుమార్, ఎంఈఓ వెంకటరాములు, ఆర్ఐ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి శాంతి, భగీరథ ఏఈ భానుప్రియ తదితర అధికారులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జర్నలిస్ట్ లకు సొంత డబ్బులతో 10లక్షల రూపాయల భీమా సౌకర్యంను కల్పిస్తా



**ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ లను కంట్రోల్ చేసే విధంగా జర్నలిస్ట్ లు కృషి చేయాలి**
**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**



సిద్దిపేట ప్రజాజ్యోతి :జిల్లా కేంద్రంలోని విపంచి కళ నిలయంలో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో విలేకరుల పున శ్చరణ తరగతులు ప్రారంభించారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి, మాజి మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు , టీయూడబ్ల్యుజే రాష్ట్ర అధ్యక్షుడు వీరహత్ అలీ. ఏం ఎల్ సి దేశపతి శ్రీనివాస్ ఈ సందర్భంగా హరీష్ రావు జర్నలిస్ట్ లకు రాజకీయ నాయకులకు నేర్చుకోవడం అనేది ముఖ్యం అన్నారు.జర్నలిజంలో చాలా ఇబ్బందులు ఉన్నాయి అని జర్నలిస్ట్ గా విషయ పరిజ్ఞానం పెంచుకోవాలి..అన్నారునేర్చుకోవడం అనేది తప్పులను సరిదిద్దే అవకాశం ఉంటుంది..అన్నారు అధికారంలో ఉన్నా.ప్రతిపక్షంలో ఉన్న రాజకీయ నాయకులకి నేర్చుకోవడం అనేది చాలా ముఖ్యమైనది..అన్నారు–సోషల్ మీడియా ప్రభావం వల్ల యువత పెడదారి పడుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు..అనిఆన్ లైన్ బెట్టింగ్ యాప్ లను కంట్రోల్ చేసే విధంగా జర్నలిస్ట్ లు కృషి చేయాలి అన్నారు ఇంట్ల మీద లోన్ తీసుకొని ఆర్థికంగా నష్టపోతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది.అన్నారుప్రభుత్వం ను కదిలించే వార్తల పై జర్నలిస్ట్ లు దృష్టి సారించాలి.అన్నారు–జర్నలిస్ట్ లకు ఉచిత బస్ సౌకర్యం కల్పించే విధంగా అసెంబ్లీలో చర్చిస్తా.అన్నారు సిద్దిపేట జర్నలిస్ట్ లకు నా సొంత డబ్బులతో 10లక్షల రూపాయల భీమా సౌకర్యం ను కల్పిస్తా అని అన్నారు ఆధునిక యుగం జర్నలిజంలో చరిత్రాత్మకమైన మార్పులు మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం విపంచి కళా వేదిక లో పాత్రికేయులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి ఆయన మాట్లాడుతూ, వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని ఆయన తెలిపారు, సాంకేతికతను సమగ్రంగా తెలుసుకుంటే వార్తలు సేకరణ సులభం అవుతుంది తెలిపారు, పాఠకుల వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా వార్తలు ఉండాలని, తెలుగు వార్తలను సులువైన భాష లో వ్రాయాలని సూచించారు. త్వరలోనే మీడియా అకాడమీ ఆధ్వర్యంలో అనే అంశంపై సెమినార్ వర్క్ షాప్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు సమాచార హక్కు చట్టం 2005 అనే అంశంపై సీనియర్ జర్నలిస్ట్, ఆర్టిఐ మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి, వార్త కథనాలు ప్రత్యేక కథనాలు అనే అంశంపై దిశా ఎడిటర్ మార్కండేయ, భాషా తప్పుఒప్పులు, దిద్దుబాటు అనే అంశంపై విశాలాంధ్ర ఎడిటర్ ఆర్.వి రామారావు బోధించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## 30వ సారి రక్తధానం చేసిన గందె రాజు

**రక్తాన్ని ఇచ్చి ప్రాణాన్ని నిలబెట్టడం నా అదృష్టం**
**యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న సిద్దిపేట వాసి**



**గజ్వేల్ జూలై 18 ప్రజా జ్యోతి** ఎవరైనా ప్రాణాపాయంలో ఉంటే రక్తం కావాలని ఫోన్ చేస్తే చాలు వెనకాల ముందు చూడకుండా వచ్చి రక్తం ఇచ్చి వెళ్లడం అనేది అందరికీ సాధ్యం కాదు. ఈ విషయం చెవిన పడితే చాలు హుటా హుటీనా వెళ్లి రక్తధానం చేస్తున్నాడు సిద్దిపేట లోని ఓ యువకుడు గందె రాజు. శుక్రవారం నాడు చిన్నకోడూరు మండలము కమ్మర్లపల్లి గ్రామానికి చెందిన ఇస్కిల ఐలయ్యకు అనే వ్యక్తికీ పాము కరవడం వల్ల గవర్నమెంట్ హాస్పిటల్ లో రక్తం అవసరం ఉందని ఓ మిత్రుడు ఫోన్ చేయగానే గవర్నమెంట్ హాస్పిటల్ కు వెళ్లి రక్తం ఇచ్చాడు గందె రాజు. ఈ రక్తదానంతో 30 సార్లు పూర్తి చేసుకున్నానని చాలా అందనందంగా ఉందన్నారు. ఆపదలో ఎవరికైనా రక్తం అవసరం ఉంటే గందె రాజు ను సంప్రదించగలరని 9949035892 కోరారు.

## సీఎం రిలీఫ్ సహాయ నిధి నిరుపేదలకు వరం

**కొండపోచమ్మ మాజీ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి**



**జగదేవపూర్: జూలై 18 (ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన గజ్వేల్ తిరుపతి, పాలకొల్లు శేకుంతల, లింగాల పవిత్ర హాస్పిటల్ చేరగా అధిక ఖర్చుల నిమిత్తం కాగా కొండపోచమ్మ మాజీ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు చొరవతో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి మాజీ యఫ్ డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి సహకారంతో సీఎం ఆర్ యఫ్ చెక్కులు గజ్వేల్ తిరుపతి రూ. 16,500, పాలకొల్లు శేకుంతల రూ. 19500, లింగాల పవిత్ర రూ. 14,500, మంజురైయ్యాయి. లబ్ధిదారునికి కొండపోచమ్మ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. వీరితో పాటుగా మాజీ ఉప సర్పంచ్ జూపల్లి భాస్కర్, కాదుర్ల రాజు, పాలకొల్లు దయాకర్ రెడ్డి, కేశమైన మహేందర్ యాదవ్, బొల్లు ఐల్లయ్య, కొలిప్యాక మల్లేశం, జూపల్లి రామస్వామి, బోయిని పుల్లయ్య, కేశపురం పెద్దులు, రాగుల నర్సయ్య ,కుకునూరి నారాయణ, కుకునూరి నర్సింలు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.